# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 315 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.09.03.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మరో కేసులో విజయవాడ స్టేషన్ కు పోసాని కృష్ణమురళి



**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 8**

పోసాని కృష్ణ మురళి పై కూటమి సర్కార్ వేధింపులు ఆగడం లేదు కూటమి పార్టీల నేతలు పెట్టిన కేసుల్లో ఆయనకు వరుసగా ఊరటలు దక్కుతుండడం తెలిసిందే, ఈ క్రమంలోనే ఆయనను ఇంకో కేసుల్లో ఇప్పుడు మరో పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. అయితే శుక్రవారం పోసాని కృష్ణమురళికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మరో కేసులో కర్నూలు నుంచి విజయ వాడకు పోసానిని పోలీసులుఈరోజు తరలిస్తున్నారు. పోసానిపై వివిధ సెక్షన్ల కింద ఓబులవారిపల్లె పోలీసుల్లు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయగా.. అతనికి బెయిల్ ఇవ్వకూడదని పోలీసు తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే.. కడప మొబైల్ కోర్టు పోసాని తరుపు న్యాయవాదుల వాదనలతో ఏకీభవిస్తూ.బెయిల్ మంజూరు చేసింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకల్లో హాజరైన ఏపీ ముఖ్యమంత్రి



**మార్కాపురం నివాస్ న్యూస్ మార్చి 8**

మార్కాపురంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు వచ్చిన సీఎం చంద్రబాబు కి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. స్వయంకృషితో ఎదిగిన మహిళలను ముఖ్యమంత్రి అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు తీపికబురు అందించారు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 8**

ఎంతమంది పిల్లలున్నా ప్రసూతి సెలవులు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకే ప్రసూతి సెలవులు ఉండగా, ఇప్పటి నుంచి ఎంతమందికైనా హాలిడేస్ ఇస్తామన్నారు. గతంలో అధిక సంతానం వద్దని తానే చెప్పానని, ఇప్పుడు పిల్లలు కనాలని చెబుతున్నట్లు వెల్లడించారు. అలాగే ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తామని సీఎం పేర్కొన్నారు.

## మహిళలపై అలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు పవన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి.. స్త్రీ మూర్తి అని పేర్కొన్నారు. సోషల్ మీడియాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగంవాటిల్లేలా మాట్లాడే ప్రతిఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం.మహిళలరక్షణ,సంక్షేమంమా ప్రభుత్వ బాధ్యత అని పవన్ వ్యాఖ్యానించారు.

## సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 8**

మహిళా శక్తి అపారం. సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే అద్భుతంగా రాణిస్తారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాం. మహిళా సంక్షేమం, భద్రత కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోంది. మహిళలు మరిన్ని విజయాలతో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా మంత్రి నారా లోకేష్.

## మహిళలంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలి మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8**

సమానత్వం మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని మంత్రి సీతక్క అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2k&5k రన్- 2025 కార్యక్రమం ఈరోజు ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచా యతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొన్నా రు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. మహిళలందరికీ అంతర్జా తీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. పురుషులు.. మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని ఆమె పేర్కొన్నారు. మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలి.. ఆపదలో ఉన్న



మహిళలు, అమ్మాయిలను ఆదుకో వాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. ల మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## నేడు ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరణ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8**

రాష్ట్ర ప్రభుత్వం మహిళ లకు వరాల జల్లు కురిపించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇవాళ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మందితో ప్రభుత్వం సభ నిర్వహిం చనుంది. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి మిషన్ – 2025ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, పాల్గొనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్పటి నుంచి మహిళల్ని కోటీశ్వరుల్ని చెయ్యడమే లక్ష్యంగా వారి కోసం చాలా పథకాలు అమలు చేస్తోంది.కాగా ఇటీవలే ఇందిరా మహిళా శక్తి మిషన్ – 2025 కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలి పింది. సెర్ప్, మెప్మాలను విలీనం చేసి కోటి మంది మహిళలకు రూ.లక్ష కోట్ల రుణం అందించడమే దీని ఉద్దేశం. ఇకపై.. ఈ మహిళా సంఘాలన్నీ ఒకే వ్యవస్థ కింద పనిచేస్తూ.. అభి వృద్ధికి మరింత దోహద పడతాయి. అలాగే మహిళల ఆధ్వర్యంలో 150 బస్సులను ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన అందించనున్నారు.




తదుపరి దశలో.. మరో 450 బస్సులు చేర్చుతూ.. మొత్తం 600 బస్సులు మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో నడపనున్నారు.

## 18 లేదా 19న రాష్ట్ర బడ్జెట్

### 12 నుంచి బడ్జెట్ సమావేశాలు నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించే అవకాశం

### 27 వరకు సమావేశాలు కొనసాగే సూచనలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8**

హైదరాబాద్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. శాసనసభ, శాసన మండలి 12న ఉదయం 11 గంటలకు సమావేశం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. 12న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, బీఏసీలో చర్చ అనంతరం సభా నిర్వహణ తేదీలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయించనున్నారు. రెండు కీలక బిల్లులు ఈసారే..: బడ్జెట్ సమావేశాల్లో తొలిరోజు 12వ తేదీన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. అనంతరం సభ వాయిదా పడనుంది. తర్వాత రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెట్టనున్నారు. దీనిపై చర్చ జరిగిన అనంతరం తీర్మానాన్ని ఆమోదించనున్నారు. ఆ తర్వాత హోలీ, ఆదివారం సెలవులు ఉండటంతో సోమవారం మళ్లీ సభ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అదే రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో



ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లుపై చర్చ అనంతరం ఆమోదించి, బీసీల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ ముందుకు తేనున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన అనంతరం ఈ నెల 18 లేదా 19 తేదీల్లో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడతారని అసెంబ్లీ వర్గాలు వెల్లడించాయి. బడ్జెట్, శాఖలవారీ పద్దులపై చర్చ అనంతరం 27న ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఉగాది, రంజాన్ పర్వదినాల నేపథ్యంలో 27వ తేదీతో సమావేశాలు ముగిస్తారని అధికారులు చెబుతున్నారు.

## కానిస్టేబుల్ కు శ్రీమంతం చేసిన హోం మంత్రి

**విశాఖపట్నం నివాస్ న్యూస్ మార్చి 8**

హోంమంత్రి అనిత విశాఖలోని రేవతి అనే కానిస్టేబుల్ శ్రీమంతం చేశారు సోదరుల పసుపు కుంకుమ అందించే ఆశీర్వదించారు దీంతో మహిళా భావోద్వేగాని గురై కన్నీరు పెట్టుకున్నారు సోదరులారా ఎల్లవేళలా అండగా ఉంటానని

సుమారు 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో సేవలందిస్తున్న మహిళా కానిస్టేబుల్ ప్రమీల ఇంటికి వెల్లిన హోం మంత్రి అనిత .మహిళగా కుటుంబ బాధ్యతతో పాటు సమాజ బాధ్యతను కూడా సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్న ప్రమీల,నిబద్ధత ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అని వారితో కాసేపు ముచ్చటించి సర్వీసు, ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులను తెలుసుకొని ప్రమీల కి, గౌరవంగా చీర, పండ్లు ఇచ్చిన అనిత



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, మహిళా దినోత్సవం సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో మహిళా డాక్టర్లకు / స్టాఫ్ నర్సులకు / శానిటేషన్ వర్కర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకుల ప్రసంగిస్తూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమంది కరోనా బాధితులను ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు / నర్స్ లకు / శానిటైజర్స్ వర్కర్స్ కు సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తూ సన్మానానికి అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వినుత కి ధన్యవాదాలు తెలపడం జరిగింది, యత్ర నార్యస్తు పూజ్యంతే రమ%ా%తే తత్ర దేవతాం, మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు అన్నారు పూర్వులు, మన పురాణాలలో మహిళను శక్తి స్వరూపునిగా వర్ణించారు, సమాజానికి మొదటి గురువు మహిళా, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అంతర్జాతీయ ప్రఖ్యాతలు పొందుతున్నారు, తెలంగాణ తల్లి స్ఫూర్తిగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు, ఇట్టి సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సివిల్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలంలోని గుడేబల్లూరు గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత.. మఖ్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 120మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గుడేబల్లూరు చేరుకున్న వారికి శనివారం రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు%ఒ% బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు గౌరవ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ, కృష్ణమూర్తి , నారాయణ, వెంకటేష్ రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గూడబల్లూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో డీఎస్పీ మృతి



సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మార్చి 8

రోడ్డు ప్రమాదంలో డీఎస్పీ మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం లో చోటుచేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పి. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ బి.జవహర్ లాల్(50) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజ్ గోపాల్ పేట గ్రామ శివారులోని ఫైరింగ్ రేంజ్ లో ఇన్ సర్వీస్ కానిస్టేబుల్స్ కు నిర్వహించిన ఫైర్ టెస్టింగ్ ను పూర్తి చేసుకుని తిరిగి మేడ్చల్ కు కారులో వెళ్తున్నారు. మార్గమధ్యలో కుకునూర్ పల్లి మండలం చిన్నకిష్టాపూర్ చౌరస్తా వద్ద చిన్నకిష్టాపూర్ గ్రామం వైపు నుంచి వస్తున్న కారు ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండా రాజీవ్ రహదారిపై హైదరాబాద్ వైపు తిప్పడంతో ఆ కారు ను తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న అడ్వటైజ్మెంట్ బోర్డు ను ఢీకొట్టింది. కారు లో ఉన్న మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ బి. జవహర్ తలకు, ఛాతీలో గాయాలు గాక కారు డ్రైవర్ కాళ్లకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వారి వెనుకే వస్తున్న మేడ్చల్ పి టి సీ సిబ్బంది వారిని ములుగు మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామ శివారు లోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ బి జవహర్ లాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# నర్సంపేటలో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్




నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, రాష్ట్ర చైర్మన్ నక్క గంగారం ల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల కే ఎస్ ఆర్ కాన్సెప్ట్ స్కూల్ లో మున్సిపాలిటీ మహిళా పారిశుధ్య కార్మికులు, ప్రభుత్వ ఆస్పత్రి మహిళా స్వీపర్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ఈ సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకు వెళ్లాలని మహిళలకు సూచించినారు.గ్రామాల నుండి పట్టణాల వరకు మహిళా పారిశుద్ధ కార్మికులు చీపురు పట్టకపోతే పరిసర ప్రాంతాలు అద్వాన పరిస్థితిలో ఉంటాయని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళా స్లీపర్స్ లేకుంటే ఆసుపత్రి పరిసర ప్రాంతాలతో పాటు రోగుల పరిస్థితి అద్వాన్నకరంగా ఉంటుందని అటువంటి పరిసరాలను శుభ్రపరచడానికి వారు చేసే సేవ ఎంతో అమూల్యమైనదని కొనియాడారు. సమాజ శుభ్రత కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులను సన్మానించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో)సంస్థ వారికి సహకరించిన కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి - స్వాతి అదే విధంగా బీసీ సంఘం నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లకు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళా కన్వీనర్ బండి విజయ మాట్లాడుతు

స్త్రీ ఒక శక్తి తన శరీరమే ఒక ఆయుధం ఎన్ని బాధలు కష్టాలు ఉన్న ముఖంపై చిన్న చిరునవ్వుతో ఇంటిని సంతోషంగా ఉండేలా చూసుకుంటుందని తన ఎదుగుదలకు ఒకరి సాకారం లేకపోయినా కారు చీకట్ల లాంటి పరిస్థితిలో ఉన్నా కూడా వెలుగును సృష్టిస్తుందని అన్నారు ఆ వెలుగు తనతో పాటు పదిమందికి ఓర్పు సహనం సాహసం పంచగలరని అన్ని రంగాలలో తాను ముందు భువి నుంచి అంతరిక్ష వరకు స్త్రీ లేని రంగాలలో నేను సైతం అని సమాజంలో ఒక గొప్ప శక్తిగా ఉన్న నా తోటి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైస్ చైర్మన్లు భేతి విశ్వబందు, భూక్య భద్రునాయక్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా సెక్రటరీ గాదెగోని బిక్షపతి గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ మహిళా కన్వీనర్ బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా కన్వీనర్ కారుపోతుల శ్రీదేవి, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజుగౌడ్,ముంజలక్ష్మి లతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌లో రహస్య కెమెరాల కలకలం



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 8

పోలీసుల అదుపులో నిందితుడు. సంగారెడ్డి: లేడీస్ హాస్టల్‌లో రహస్య కెమెరాలు అమర్చిన యజమాని. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి పటేల్‌గూడలో ఘటన. బాలిక ఫిర్యాదుతో హాస్టల్‌ను తనిఖీ చేసిన పోలీసులు. హాస్టల్ యజమాని మహేశ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

# తెలంగాణలో కొత్త డిస్పెన్సరీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 8

రెండు దశాబ్ధాలుగా తెలంగాణ జిల్లాల కార్మికులు ఎదురు చూస్తున్న ఈఎస్ఐసీ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి ఈ ఎస్ ఐ సి డిస్పెన్సరీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. హనుమకొండ, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్, సూర్యపేట, జిల్లాలో వీటిని ఏర్పాటు చేసేందుకు అనుమతించింది రాష్ట్రంలో కొత్తగా 20 డిస్పెన్సరీలు అవసరమని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాక ఆర్థిక శాఖ అనుమతితో త్వరలోజీవో జారీ కానుంది.

# విద్యార్థిని విద్యార్థులు ఫ్యాషన్ వైపు వెళ్లకుండా చదువునే ఫ్యాషన్ గా ఎన్నుకోవాలి

## మహిళా జైలర్ లక్ష్మీ శ్రుతి



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్/ ఖానాపురం మండలం అశోకనగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల( విద్యాలయం) అశోక్ నగర్ లో ఎస్ ఓ. మేనక అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట మహిళా కారాగారం జైలర్అధికారి లక్ష్మీ శృతి మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థిని విద్యార్థులు ఫ్యాషన్ వైపు పోకుండా, చదువునే ఫ్యాషన్ గా మలుచుకోవాలన్నారు. నా చిన్నతనం నుండి ఎన్నో అడ్డంకులను అవంతరాలను ఎదుర్కొని లక్ష్యం వైపు పయనిస్తూ స్టేట్ లోనే ఫస్ట్ ర్యాంకు సాధించి జైలర్ అధికారిగా ఎన్నికయ్యాను. చదువును ప్రేమించండి, చదువుతో స్నేహం చేయండి అప్పుడే విషయం మన సొంతం అవుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక చేసే కార్యక్రమాలు విద్యార్థులను శాస్త్రీయ దృక్పథం వైపు నడిపించే విధంగా ఉంటాయి అని కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అబల కాదు సభలని నిరూపించే విధంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఎదిగిన మహిళల్ని ఆదర్శంగా తీసుకొని అడుగులు వేయాలని అన్నారు . డాక్టర్ వి.ఎం.జేయుడు మాట్లాడుతూ అమ్మాయిలు ప్రతిరోజు ఎక్కువగా మంచినీళ్లు తాగాలని లేనిచో మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు అధికంగా వస్తాయన్నారు. ఎదిగే అమ్మాయిలు హైజినిక్ ఫుడ్ తీసుకోవాలన్నారు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేదించాలన్న మనం ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుంది అన్నారు. ఒక టీచరు 100 మంది నాలాంటి డాక్టర్ ని తయారు చేయగలడు కానీ ఒక డాక్టరు డాక్టర్ గానే మిగిలిపోతాడు. నాకు ఉపాధ్యాయుడు కావాలని కల ఉండే కానీ వైద్య కళాశాలలో బోధిస్తూ ప్రొఫెసర్ ఐ ఆ కలను సహకారం చేసుకున్నాను అన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు పెండం భాస్కర్ మాట్లాడుతూ మన ఆలోచనలు స్ట్రాంగ్ గా ఉంటూ పాజిటివ్ గా ఆలోచించాలన్నారు. ఎవరైతే కష్టాలనుభవిస్తారో వారికి కష్టం విలువ తెలుస్తుంది. మూఢవిశ్వాసాల జోలికి వెళ్లకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ మహిళా తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదు. ఆ నింగి నేల సరిహద్దుగా చేసుకొని మహిళా జల,వాయు, సేన ఇలా అన్ని రంగాలలో కాలు మోపి విజయం దిశగా ప్రయత్నాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. సరోజినీ నాయుడు,ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, ద్రౌపతి మోర్మో,ఇందిరాగాంధీ, కిరణ్ బేడీ, సునీత విలియమ్స్ కల్పనా చావ్లా, మాత సావిత్రిబాయి పూలే, విల్మా లోడియన్ రుడాల్ఫ్, మేడం క్యూరీ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతే ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు మంచి మంచి అవకాశాలు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకర్షణకు లోను కాకుండా జీవితాన్ని సత్మార్గంలో పయనింపచేయాలన్నారు. మంచి పౌరులుగా ఎదిగి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ దేశానికి మంచి పేరు తేవాలని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విచ్చేసిన విశిష్ట అతిథి లక్ష్మీ శృతి కి ఎంఈఓ శ్రీదేవి కి, ఎస్ఓ మేనక కి, ఉపాధ్యాయినీలకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వాతి బృందం చేసిన మూఢనమ్మకాలపై నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు మగువా ఓ మగువా అనే పాటకు డాన్స్ చేసి అలరించారు.ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది 210 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్నదాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా, మహిళ సమానత్వ సాధనకై ఉద్యమించాలి

## - సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్/నర్సంపేట పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని ఈరోజు అంత అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు.ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, బ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయాన్ని ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపైనా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నిర్భయంగా ఎందుకు తిరగడం లేదని అన్నారు, ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 -2024 సంవత్సరంలో నాలుగు లక్షల 70 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ,సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,నాయకులు బి లక్ష్మి,గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత జెట్టి విజయ లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

నివాస్ న్యూస్ /నారాయణఖేడ్..

నారాయణఖేడ్ నియోజకవర్గం గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు. గత నాలుగు ఐదు నెలల నుంచి బిల్లులు రాక సొంత నిధులతో గ్రామపంచాయతీ పనులను తీరుస్తున్నారు. చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న,పంచాయతీ కార్యదర్శులు, వడ్డీకి లక్షల్లో,అప్పులు చేసి గ్రామపంచాయతీ, పనులను నెట్టుకు రావడం చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. చెత్త సేకరణ ట్రాక్టర్ ఇంధనం ఆయిల్, ట్రాక్టర్ మెయింటెనెన్స్, మరియు వీధి దీపాలు, బోరు మోటర్లు, తదితరుల పనులు పూర్తి చేయాలంటే, నిధులు లేక సొంత డబ్బుతో గ్రామాల్లో పనులు పూర్తి చేయడానికి ఇబ్బందిగా ఉంది అంటునారు. పై అధికారులకు, నిధుల కొరతకుఫిర్యాదు చేస్తే,




మేము పంపే ప్రపోజల్ పంపుతున్నాము,ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే మా ఇంటి నుంచి ఇవ్వాలా అని పై అధికారులు చెబుతున్నారు. అని గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు..

# ఎల్లుండే గ్రూప్-1 ఫలితాలు

**11న గ్రూప్-2, 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకుల జాబితా**
**17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల తుది జాబితా విడుదల**
**ఫలితాల షెడ్యూల్‌ను ప్రకటించిన టీజీపీఎస్సీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా సంప్రదిస్తే**
**99667 00339 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి**
**అభ్యర్థులకు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విజ్ఞప్తి**

హైదరాబాద్, నివాస్ న్యూస్ మార్చి 8

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న గ్రూప్స్ ఫలితాలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన చేసింది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలతో పాటు గతంలో నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పరీక్ష ఫలితాల తేదీలను శుక్రవారం ప్రకటించింది. ఆ షెడ్యూలు ప్రకారం.. గ్రూప్-1 పరీక్షలో అభ్యర్థులు సాధించిన ప్రొవిజినల్ మార్కుల వివరాలను మార్చి10న ప్రకటించనున్నారు. గ్రూప్-2 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను 11వ తేదీన, గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను మార్చి 14న విడుదల చేయనున్నారు. గతంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల ఫలితాలను మార్చి 19న ప్రకటిస్తారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఉద్యోగ నియామకాలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని టీజీపీఎస్సీ విజ్ఞప్తి చేసింది. అన్ని పరీక్షలనూ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, ఎలాంటి లోటుపాట్లకూ తావు లేకుండా ఫలితాలు ప్రకటిస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన వెల్లడించారు. ప్రతిభావంతులైన ఉద్యోగులను ఏంపిక చేయడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని.. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెప్తే, అలాంటివారి మాటలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఎవరైనా ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తే.. 99667 00339నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వెంకటేశం సూచించారు.

# హైదరాబాద్ శ్రీశైలానికి భూగర్భ మార్గం


హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8

హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ ప్రతిపాదనలో మరో కీలక అంశం తెరపైకి వచ్చింది, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఎలిమినేటెడ్ కారిడార్ నిర్మాణం పరిష్కారం అవుతుందని ఇప్పటివరకు భావించారు. ఈ మార్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వులో దీని నిర్మాణానికి కొద్ది నెల క్రితం అధ్యయనం కూడా జరిగింది, 30 అడుగుల లోతులో 62.5 కిలోమీటర్ల మేర నిర్మించేలా ఎలైన్మెంట్ లోను రూపొందించారు.

హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుం టారు. అయితే, పెరుగు తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బం దులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది, ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివే టెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీ లిస్తున్నట్లు సమాచారం. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతుల తోపాటు ఎన్టీసీఏ,జాతీయ పులుల సంరక్షణ మండలి అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపో కలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రా ణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గం మధ్యలో ఎక్కడా ర్యాం పులు ఉండొద్దని స్పష్టం చేసింది. అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మార దంతో హైదరాబాద్ - శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భ మార్గం పై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమ తుల సమస్య ఉండదు. ఈ నేప థ్యంలోనే ఈ ప్రతిపా దనపై కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.



# 10న గ్రూప్ 1 ఫలితాలు ప్రావిజనల్ మార్కుల జాబితా వెల్లడి




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8


తెలంగాణలో ఉద్యోగ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న వారికి భారీ శుభవార్త. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆ పలు కీలక పరీక్షల ఫలితాలు విడుదల చేయనున్నట్టు ప్రకటన జారీ చేసింది. మార్చ్ 10 నుంచి గ్రూప్స్ పరీక్షల రిజల్ట్స్ షెడ్యూల్ విడుదల చేసింది. ముందుగా మార్చ్ 10న గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేస్తామని వెల్లడించింది. మార్చ్ 11న గ్రూప్ 2 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్, మార్చ్14న గ్రూప్ 3 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్ ను విడుదల చేయనుంది. అలాగే ఈనెల 17న హాస్టల్ వెల్ఫేర్, 19న ఎక్స్ టెన్షన్ ఆఫీసరు రిజల్ట్స్ ప్రకటించనుంది. రాష్ట్రంలో 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి 21,093 మంది అభ్యర్థులకు నిర్వహించిన మెయిన్స్ పేపర్ వ్యాల్యుయేషన్ ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా విడుదల చేసేందుకు టీజీపీఎస్సీ అన్ని ఏర్పాట్లు ప్రారంభించింది. అయితే నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో మరిన్ని ఉద్యోగాలకు పచ్చ జెండా ఊపింది. ఇప్పుడు పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్స్ అన్ని త్వరగా క్లియర్ చేసి, కొత్త ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.

## ఎస్ఐ చేతిలో చిత్రహింసలకు గురైన దళితుడు..

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : కోడి పుంజు చోరీ విచారణలో ఒక దళితుడిని చిత్ర హింసలకు గురి చేసిన ఎస్సై రామ్మూర్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుడు నాగరాజుకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు. బాధిత కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సీఐ కరుణాకర్ ను కలిసిన అనంతరం విలేఖర్లతో మాట్లాడారు.ఎస్ఐ అనుచిత ప్రవర్తనకు దళితుడు బలై పోయాడని,తీవ్రవాది కంటే హీనంగా నాగరాజు పట్ల ఎస్ఐ ప్రవర్తించిన తీరు అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని,గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న ఎస్ఐ రామ్మూర్తి ని విధులు నుండి తొలగించాలని సూచించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఆయన వెంట ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంటే కేశవ్ తదితరులు ఉన్నారు.

# శ్రామిక మహిళల పోరాటం తోనే హక్కులు:ఎన్ ఎఫ్ ఐ.డబ్ల్యూ



నివాస్ న్యూస్ ప్రతినిధి

శ్రామిక మహిళల పోరాటంతోనే మహిళలకు హక్కులు వచ్చాయని ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కళావతమ్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులు కృష్ణవేణి అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీగా పనిచేసిన కళావతమ్మను మహిళా నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం పలు దేశాల్లో కారా?నాలు, షాపుల్లో పనిచేసే శ్రామిక మహిళలు ఓటు హక్కు కోసం, 8 గంటల పరిధిలో కోసం, సమాన వేతనం కోసం అనేక ఏళ్లుగా పోరాటం సాగించి విజయం సాధించారన్నారు. 1975 మార్చి 8ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. నాటి నుంచి ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి దశాబ్దాలు గడిచినా నేటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. 8 గంటల పని దినం సాధించుకున్నా, మళ్లీ 12 గంటలకు పెంచాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత లేదన్నారు. హత్యలు అత్యాచారాలు వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మహిళా సాధికారికత కోసం మహిళలు పోరాడాలని అందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మహిళల హక్కుల కోసం జరిగిన ప్రపంచ పోరాటాలు, విజయాలను వివరించారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు భూమిక, కల్పన నాయకులు శ్రీదేవి, చెన్నమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, జయశ్రీ, సుమిత్ర, లావణ్య, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో సుకప్రసవం చేసిన కీసర 108 సిబ్బంది.. తల్లీ బిడ్డా క్షేమం

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్

మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని బోగారం గ్రామ పరిధిలోని డబుల్ బెడ్రూం లో పని చేయటానికి వచ్చిన, బీహార్ రాష్ట్రానికి చెందిన నజిమ కాతునా 24 సం, భర్త అశ్రాఫ్ అనే యువతికి పురిటి నొప్పులు రావడంతో, కుటుంబీకులు వెంటనే 108 కు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది చిత్రం రవి పైలట్ రాంబాబు హుటహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పురిటి నొప్పుల తో బాధపడుతున్న యువతినీ పరీక్షించి, అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, ఆమెకు నొప్పుల తీవ్రత ఎక్కువగా ఉంది అంబులెన్స్ లోకి తీసుకొనే పరిస్థితి కూడా లేకపోవడంతో ఇంట్లో నే నార్మల్ డెలివరీ చేయాలనీ నిర్ణయించుకొని అత్యవసర వైద్య పరికరాలు తీసుకొని, ఈ. అర్, సీ, పీ డాక్టర్ సలహా మేరకు ఈ. ఏం. టీ చిత్రం రవి ఆమెకు నార్మల్ డెలివరీ చేసారు తల్లీ బిడ్డా యిద్దరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారు అని వారు తెలిపారు, డెలివరి అనంతరం తల్లీ బిడ్డా ఇద్దరిని కీసర ప్రభుత్వ హాస్పిటల్ తీసుకొచ్చి అప్పుడే పుట్టిన బిడ్డకు ఇచ్చే ఇంజక్షన్ ఇప్పించి, పరీక్షించి చూసేలా చేసిన కీసర 108 సిబ్బంది చిత్రం రవి పైలట్ రాంబాబు ను, నజిమ కాతునా కుటుంబ సభ్యులు కృత్షతలు తెలిపారు



# దుగ్గపువాని పాలెం గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ దానప్ప తల్లి అమ్మవారికి విశిష్ట పూజలు

గాజువాక, నివాస్ న్యూస్

మార్చి 8 సమాజంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరు ముందుగా తమ ఇలవేల్పుగా భావిస్తున్న అమ్మవారిని,తమ గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడే దైవాన్ని ముందుగా పూజించాలని,తద్వారా ఆ అమ్మవార్లు మనం కోరిన కోర్కెలు తీర్చడమే కాకుండా,మనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను అందజేయడం జరుగుతుందని వైయస్సార్సీపీ బీసీ సెల్ మహా విశాఖ జిల్లా కార్యదర్శి దుగ్గపు దాలప్పలు అత్యంత భక్తి పారవశ్యంతో తెలియజేశారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధిలో ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల కాలనీ వడ్లపూడి పరిధిలోనున్న దుగ్గపువాని పాలెం గ్రామ ప్రజలు ఇలవేల్పుగా కొలుస్తున్న ఆరాధ్య దైవం శ్రీ దానప్పతల్లి అమ్మవారికి ప్రత్యేక సంబరాల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్న జల్లువాని పేట గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ దానప్పతల్లి అమ్మవారికి ప్రతీ సంవత్సరం నిర్వహించే సంబరాలు వల్లే ఈ సంవత్సరం కూడా దుగ్గపువాని పాలెం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ దానప్ప తల్లి అమ్మవారికి పసుపు కుంకుమ పూలు గాజులు చీర పండ్లును సమర్పించి ప్రత్యేక పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవోపేతంగా నిర్వహించిన అనంతరం ములరాట వేడుకను కన్నులపండువగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన జిల్లా బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దాలప్పలు కుటుంబ సభ్యులతో పాల్గొని శ్రీ అమ్మవారికి పసుపు కుంకుమ పూలు గాజులు చీర పండ్లును సమర్పించి ప్రత్యేక పూజలను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు,ఈ మహత్తరమైన వేడుకలో బోండా గోవిందరాజులు,పూడి ఆనంద్,ప్రగడ దానయ్య,రెల్లి రాంబాబు,దుగ్గపు శ్రీనివాస్,మళ్ళా సూరిబాబు,సుజాత,ముత్తైదువులు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు, భక్తులు,గ్రామ పెద్దలు,స్థానికప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దానప్ప తల్లి అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**సహనమే శ్రీ సౌందర్యం -త్యాగమే ఆమె విజయ రహస్యం**
**ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ**






నుగురు వెంకటాపురం మార్చి 8 (నివాస్ న్యూస్). ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సేవే పరమోధర్మం అనే ఆదర్శాన్ని ప్రతిబింబిస్తూ, మహిళా మణులను సత్కరించి వారి సమాజ సేవా తత్పరతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మడుగురీ ధనలక్ష్మి, తవ్వ పద్మ, ఎల్లంకి స్వప్న, ఎల్లంకి కృష్ణవేణి, ఎల్లంకి లక్ష్మి, నల్ల రూప, మిట్టపల్లి రేఖ, ఇమ్మడి రాధిక, ఇమ్మడి కృష్ణవేణి, మడూరి సుమతి, కలకోట రమాదేవి, వేల్పూరి సరిత, ఏళ్లంకి లిఖిత తదితరులు పాల్గొన్నారు. మహిళలు శక్తిగా నిలిచినప్పుడే సమాజం వెలుగు తేజంగా మారుతుంది. వారిత్యాగం,సేవానిరతితోనే లోకం మరింత సుందరమవుతుంది. ఈ కార్యక్రమం ఆ సత్యాన్ని మరోసారి నిరూపించింది.

# మహిళా శక్తి బస్సులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్ నిమస్ న్యూస్

మార్చి 8మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి, శనివారం ఘనంగా ప్రారంభించారు తెలంగాణ ఆర్టీసీలో ఇక నుండి మహిళ సంఘాల బస్సులను నడపనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవాళ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఆర్టీసీ బస్సులను ప్రారంభిం చారు. ఆర్టీసీలో మహిళా సంఘాల అద్దె బస్సులకు ఇక నడపనున్నారు. అలాగే, తెలంగాణలో స్వయం సహాయక బృందాలు నిర్వహించనున్న 64 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లకు కూడా రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తెలంగాణలోని అంగన్ వాడీల్లో 14,000 టీచర్లు, హెల్పర్ల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వం భారీ బహిరంగ సభ నిర్వహించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేసింది.



# వచ్చే వారం నుండి ఇందిరమ్మ ఇళ్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 8**

మరో వారంలో ప్రతిజ్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమం చేపడతామని.. అర్హులైన వారిని ఎంపిక చేసి, పనులు మొదలు పెడతామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 8**

రాష్ట్రంలోని అన్ని నెట్వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలను నేటి (శనివారం) నుంచి నిలిపివేస్తున్నట్లు ఆస్పత్రుల సంఘం వెల్లడించింది. ఇప్పటికే ప్రభుత్వం రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని.. ఆస్పత్రుల నెలవారీ నిర్వహణ చేయలేకపోతున్నామని తెలిపింది. ఇప్పటికే తాము ట్రస్ట్, ప్రభుత్వంతో పలుమార్లు చర్చించామని.. బకాయిలు ఎప్పుడు విడుదల చేస్తారన్న దానిపై స్పష్టత లేదని పేర్కొంది.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో ఆర్టిస్ట్రీ జ్యువలరీ షో



**నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్**

కాప్రా సర్కిల్, మార్చి 08, ఏ.ఎస్.రావు నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో శనివారం ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ను నగరానికి చెందిన అయిదుగురు ప్రముఖ మోడళ్లు ఘనంగా ప్రారంభించారు. ఈ షో మార్చి 08 నుండి మార్చి 11 వరకు నిర్వహిస్తానని అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్టోర్ హెడ్ షిహాబ్ తెలిపారు. ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శనని ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుందన్నారు. అనంతరం మోడళ్లు, వినియోగదారులు, స్థానిక మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందని ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యుఐడీ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని మలబార్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేడు 375కి పైగా షోరూములు, 14 హెూల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ షిహాబ్ అసిస్టెంట్ స్టోర్ హెడ్ మిథున్, స్టోర్ మేనేజర్లు భాస్కర్, విక్రమ్, మార్కెటింగ్ హెడ్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్, విరాట్ కోహ్లితో భాజపా ఫ్లెక్సీలు!




**కరీంనగర్, నివాస్ న్యూస్ మార్చి 8**

కరీంనగర్ బీజేపీలో ఎమ్మెల్సీ గెలుపు ఉత్సాహంకొనసాగుతోంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో శనివారం బండి సంజయ్, విరాట్ కోహ్లీల ఫ్లెక్సీలను అభిమానులు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ బీజేపీ-కాంగ్రెస్ మధ్య పోటిని ఇండియా-పాకిస్థాన్ క్రికెట్ పోటిగా వర్ణించిన సంగతి తెలిసిందే బీజేపీ గెలుపుతో బండి సంజయ్ ని పాకిస్తాన్ మ్యాచ్ లో సత్తాచాటిన విరాట్ కోహ్లి సరసన నిలిపి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# సచివాలయ ఉద్యోగి అరెస్ట్




**దాచేపల్లి మండలం నివాస్ న్యూస్ మార్చి 8**

దాచేపల్లి పింఛన్ సొమ్ముతో పరారైన దాచేపల్లి-3 సచివాలయ ఉద్యోగి సంపతి లక్ష్మీ ప్రసాద్ను అరెస్టు చేసినట్లు దాచేపల్లి సీఐ భాస్కర్ తెలిపారు.దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుడిని న్యాయమూర్తి ముందు హాజరపరచగా రిమాండ్ కు ఆదేశించినట్లు తెలిపారు. మీడియా సమావేశంలో దాచేపల్లి ఎస్ఐ పాపారావు పాల్గొన్నారు..

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**పటాన్ చేరు: మార్చ్ 8 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాశాఖ భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డిని రాంచంద్రాపురంలోని ఆమె నివాసంలో కలసిన తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులైన గుండం మోహన్ రెడ్డి,లయన్స్ క్లబ్ 320డి జిల్లా ఛైర్మెన్ బుక్కినేనివెంకటేశ్వర్లు శాలువకప్పి,పూలగుచ్ఛాన్ని అందించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని, తమకు అవకాశం కల్పించిన ఏదైనా సాధిస్తారని నిరూపణ చేస్తున్న గోదావది అంజిరెడ్డికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. తమను సన్మానించిన వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# పది పరీక్షలకు పక్కా ప్రణాళిక

**నివాస్ న్యూస్ ప్రతినిధి**గుంటూరు :ఈనెల17వ తేదీనుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతేడాది కంటే మెరుగైన ఫలితాల సాధించాలని అధికారులు కృషి చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి సిలబస్ పూర్తిగా మారిన నేపథ్యంలో విద్యార్థులపై కొంత ఒత్తిడి పెరిగింది. కొత్త సిలబస్ వల్ల ఏయే భాగాల నుండి ఎక్కువగా ప్రశ్నలు వస్తాయనే అంచనాకు అవకాశం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యేలా వారి సామర్థ్యాలకు అనుగుణంగా పరీక్షలకు సిద్ధం చేసేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంది. ఒత్తిడిని వదిలి ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు, సైకాలజిస్టులు సూచిస్తున్నారు. విభజిత గుంటూరు జిల్లాలో 150 పరీక్షా కేంద్రాల్లో 30,140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈనెల 3వ తేదీ నుండి రోజుకు ఒక సబ్జెక్టుపై గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టు పుస్తకాలతో పాటు జిల్లా ప్రజాపరిషత్ అందించిన 'విద్యాజ్యోతి' పుస్తకం సాయంతోనూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్లిప్ టెస్టులు నిర్వహించారు. సి, డి గ్రేడుల్లో ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి తర్ఫీదు ఇస్తున్నారు.

# సజ్జల ప్రెస్‌మీట్లు ఎందుకు పెట్టడం లేదు ?

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 8**

సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా ముందుకు వచ్చి చాలా కాలం అయింది. అధికారంలో ఉన్నప్పుడు బూతుల స్క్రిప్టులన్నీ పార్టీ నేతలకు పంపుతారు. సాక్షిలో వచ్చే కథలు మాత్రం ఆయన మీడియా ముందుకు వచ్చి చదివి వినిపిస్తారు. అవే పెద్ద వాస్తవాలన్నట్లుగా చెప్పడానికి ప్రయత్నిస్తారు. అయితే ఇప్పుడు ఆయన బయటకు రావడం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. పార్టీ నేతలు ఎవరూ మాట్లాడేందుకు ముందుకు రాని సమయంలో.. ఆయనే ముందుకు వచ్చి గతంలోలా ప్రెస్మీట్లు పెట్టి ప్రభుత్వాన్ని కడిగిపారేయాలి. కానీ ఆయన ముందుకు రావడం లేదు. ఎందుకో తెలియదు కానీ ఆయన మీడియా ముందుకు వచ్చి మాట్లాడేందుకు భయపడుతున్నారు. ప్రభుత్వాన్ని కడిగేయాలనుకుంటే.. తనను కడిగేస్తారేమోనని కంగారు పడుతున్నారు. అందుకే బయటకు రావడం లేదని చెబుతున్నారు. నిజానికి జగన్ తాడేపల్లిలో మూడు రోజులే ఉంటారు. ఆ రోజుల్లో ఆయన కనిపిస్తున్నారు. మిగిలిన రోజుల్లో ఎక్కడ ఉంటున్నారో తెలియడం లేదు. పార్టీ వ్యవహా రాలను చాలా వరకూ పార్టీ ఆఫీసులో ఉన్న తన మనుషులతో నడిపిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన ప్రతి అరాచకం వెనుక సజ్జల హస్తం ఉంది. చంద్రబాబు ఇంటిపై దాడి, పట్టాభి



ఇంటిపై దాడి , టీడీపీ ఆఫీసుపై దాడి, బూతుల దాడి వెనుక ప్రతి స్కెచ్ సజ్జల రామకృష్ణారెడ్డిదే. దొరికిన వారంతా ఆయన పేరే చెబుతున్నారు. పోసాని నేరుగా వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టుకు వెళ్లారు. ఆ పిటిషన్ విచారణకు రాలేదు. అందుకే ఆయన అందుబాటులో ఉండటం లేదని చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పూర్తి స్థాయిలో పవర్ అనుభవించిన ఆయనే బయటకు రాకపోతే.. మిగిలిన వాళ్లు ఎలా వస్తారన్న విమర్శలు వచ్చే చాన్స్ ఉన్నా ఆయన తగ్గడం లేదు.

# ఏపీఎంఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాల్గొన్న విశాఖనగర పోలీస్ కమిషనర్ సతీమణి శుభశ్రీ భగ్చ

**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు లత,ఏపీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, సురేష్, విశాఖ జిల్లా ఏపీఎంఎఫ్ కార్యవర్గ బృందం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విశాఖపట్నం విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మ విశాఖ నగర పోలీస్ కమీషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత సమాజంలో కొంత మంది మహిళలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా తనను తాను సంరక్షించుకుంటూ ఒక శక్తిగా తనను తాను మలుచుకుని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విషయాల్లో నిలదొక్కుకుని ముందుకు సాగాలన్నారు.




మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇటీవల మహిళా జర్నలిస్ట్ సంఘాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా జర్నలిస్టులను శాలువా కప్పి మెమొంటోలను అందజేసి సత్కరించారు. మీడియా తరపున మహిళలకు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలా మహిళా జర్నలిస్టులు అండగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టి నేటి సమాజంలో మహిళలు యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి





**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 8**

జనసేన పార్టీ అధినేత కూటమి ప్రభుత్వ డిప్యూటీ సీఎం కొణిదేల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయుకులు జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి కోరారు. జనసేన పార్టీ కాకినాడ రూరల్ కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ డిప్యూటీ పవర్ లీడర్ కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ జనసైనికులందరూ ఈ నెల 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని, అలాగే భవిష్యత్తులో జనసేన పార్టీ బలోపేతానికి జన సైనికులు అహర్నిశల్లో శ్రమించి, ప్రతి ఒక్కరూ నడుము బిగించి పవన్ కళ్యాణ్ ని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయటమే తమ కర్తవ్యంగా కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఆవిర్భ దినోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జనసైనికులు అందరూ క్రమశిక్షణ, చిత్తశుద్ధితో, బాధ్యతాహితముగా విధులు నిర్వహించాలని, కార్యక్రమానికి వచ్చిన పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులకు లోనవ్వకుండా తగిన ఏర్పాట్లు చేయటంలో అందరూ చెయ్యి చెయ్యి కలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఒత్తిడి తట్టుకోలేక కోడెలపై తప్పుడు కేసు పెట్టాను

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

మార్చ్ 8మాజీస్పీకర్ కోడెల శివప్రసాదరావు మరియు ఆయన కుమారుడు శివరామకృష్ణపై నరసరావుపేటలో పెట్టిన కేసులో బుడుమూరి నాగరాజు కోర్టుకు వచ్చాడు. ఈసందర్భంగా నాగరాజు మీడియాతో.. "నాపై వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, మాజీఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఒత్తిడి చేసి తప్పుడు కేసు పెట్టించారు. అంతే కాని కోడెల శివప్రసాద్ ఎటువంటి తప్పులు చేయలేదు. తప్పుడుకేసు పెట్టినందుకు కోడెల అభిమానులు, టీడీపీకార్యకర్తలు నన్నుక్షమించాలి" అని కోరాడు.



# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో మహిళా ఉపాధ్యాయులు ఘన సన్మానం.


**నివాస్ న్యూస్ పాల్వంచ**

మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భగా నేడు ముందస్తుగా గిరిజన సంక్షేమ శాఖఆదర్శ క్రీడాల ఉన్నత పాఠశాల కిన్నెరసాని నందు పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయిని సిబ్బందినిఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం ప్రధానోపాధ్యాయులు యల్.రామారావు మాట్లాడుతూ.. మహిళలను విధిగా గౌరవించాలని, మహిళలు లేనిదే సృష్టి లేదని, యత్ర నర్యంతూ పూజ్యతే తత్రా దేవతా అని పేర్కొన్నారు. మహిళలు ప్రస్తుతం అనేక రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పోలీబోయిన వేంకటేశ్వర్లు అన్నారు. ఈకార్యక్రమానికి డి.సతీష్ వక్తగా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయునీ



ఉపాధ్యాయులు పాటశాలసిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి అవయవదానం ఐదుగురికి పునర్జన్మ



**Press Release from Jeevandan Telangana**

Date: 07-03-2025.

Mr. Uppu Sai Subrahmanyam s/o Uppu Subba Rao, 21 years old resident of Giri Nagar, Balanagar, Hyderabad, Telangana. He is an Engineering Student. On 4th March 2025, an unfortunate accident occurred involving a two-wheeler rider who suddenly lost control of the vehicle and skidded, resulting in a fall. Immediately family members took him to private hospital in the city, after emergency treatment patient was declared brain dead on 06th March 2025, at 08:52 PM.

Mr. Uppu Sai Subrahmanyam parents (Mr. U. Subba Rao & U. Vijaya Laxmi) made the heartfelt decision to donate his Kidneys, Liver, Heart & Lungs helping **Five patient** in need. (Green Corridor is used for Heart from KIMS, Secbad to NIMS, Punjagutta in 11 Minutes. Started 09:41 am & Ended 09:52 am)

**Donated Organs**:

- Kidneys -02
- Liver -01
- Heart - 01
- Lungs- 01



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 8

విషాదంలోనూ తన కుమారుడి అవయవాలను దానం చేసి.. ఐదుగురికి పునర్జన్మను ప్రసాదించిన ఇంజనీరింగ్ విద్యార్థి ఉప్పు సాయి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులది గొప్ప మనసు. మరణించిన తర్వాత జీవించేందుకు అత్యుత్తమ మార్గం– అవయవదానం. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అమూల్య అవయవాలను అవసరమైన వారికి అందించగలిగితే– ఎన్నో కుటుంబాల్లో ఇలా కొత్త వెలుగులు పరచుకుంటాయి అవయవదానంపై అపోహలు వద్దు.అవయవ దానం చెయ్యండి. ప్రాణదాతలు కండి

# ఎంజీఎం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నివాస్ న్యూస్ నర్సంపేట

చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం రోజున ప్రమాదవశాత్తు చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం,పలువురికి గాయాలు జరిగాయి. సంఘటన జరిగిన రోజు హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫోన్లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మరింత మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. చేన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండ నరేందర్ ను లలిత హాస్పిటల్ లో పరామర్శించిన నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్ ఎంఓఅంబి శ్రీనివాస్,కే ఏం సి ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






బొల్లారం: మార్చ్ 8 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల మాతృమూర్తులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలు ఉత్సాహభరితంగా సాగి, తల్లులు తమ క్రికెట్ ప్రతిభను ప్రదర్శించి అందరినీ అలరించారు. విజేతలకు బహుమతులను అందజేయడం ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ, "మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. వారి సంక్షేమం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి" అని తెలిపారు. మహిళా దినోత్సవం మహత్తును వివరిస్తూ, తల్లుల ప్రేమ, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. ఈ వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక క్రికెట్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రాంగణాధికారిణ్ణి వేల్పుల విజేత మేడమ్ కు ఘన సన్మానం.

అంబేద్కర్ యువజన సంఘం నేతలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం టౌన్/ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ప్రాంగణ అధికారిని వేల్పుల విజేత మేడమ్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జిల్లాలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్గా మహిళా ప్రాంగణ అధికారిణ్ని గా నిరుద్యోగులకు అటు మహిళలకు అనేక శిక్షణ కార్యక్రమాలు ఉద్యోగాలు కల్పించడంలో వారి యొక్క కృషి చాలా గొప్పదని వారు ఈ సందర్భంగా తెలియజేసినారు వారికి సన్మానం చేసి అందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల సత్యం యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు యువజన సంఘం రాష్ట్ర నేతలు గుడిసె సాల్మన్ బాబు రాజీవ్ క్రై తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్?లో దేశంలోనే తొలి గోల్డ్ లోన్ ఏ.టి.ఎం పావు గంటలో చేతికి డబ్బులు.




వరంగల్.నివాస్ న్యూస్ మార్చి8

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ 1) అందుబాటులోకి వచ్చిన తర్వాత టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. ఎంత కష్టమైన పని అయినా చాలా సులువుగా, ఎంతో మంది చేసే పనిని తక్కువ మందితో చేసే సౌకర్యం కృత్రిమ మేధ కల్పిస్తోంది. తాజాగా ఏఐ ఆధారంగా పనిచేసే గోల్డ్ లోన్ ఏటీఎం అందుబాటులోకి రావడం విశేషం. ఇండియాలోనే తొలి గోల్డ్ లోన్ ఏటీఎం ను వరంగల్ లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభించింది. మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎం.వి.రావు శుక్రవారం (మార్చి7) ఏటీఎంను లాంచ్ చేశారు. ఈ ఏటీఎం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేస్తుంది. ఫైనాన్షియల్ సెక్టార్ లో ఇది గేమ్ ఛేంజర్ ఇన్నోవేషన్ కానుందని ఈ సందర్భంగా ఎం.వి.రావు తెలిపారు. గోల్డ్ లోన్ ను కేవలం 10 నుంచి 12 నిమిషాలలో ప్రాసెస్ చేస్తుంది ఈ ఏటీఎం. ఆధార్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్ చేసి చాలా తొందరగా గోల్డ్ లోన్ ప్రాసెస్ చేస్తుంది ఈ ఏఐ ఏ టి ఏం

ఏ టి ఎం ఎలా పనిచేస్తుందంటే..

ఏటీఎం మెషిన్ లో బంగారు ఆభరణాలు వేసినపుడు వాటి క్వాలిటీ, బరువును అంచనా వేస్తుంది. బంగారం క్వాలిటీని బట్టి ప్రస్తుత మార్కెట్ ధరల ఆధారంగా పేమెంట్ చేస్తుంది. చాలా కచ్చితమైన లెక్కలతో ఇది ఆభరణాలను కొలుచి పేమెంట్ చేస్తుందని అంటున్నారు. ఏటీఎం మెషిన్ లో వేసిన బంగారాన్ని తూచిన తర్వాత 10 శాతం అమౌంట్ ను క్యాష్ రూపంలో ఏటీఎంలో అప్పటికప్పుడే చెల్లిస్తుంది. మిగతా మొత్తాన్ని అకౌంట్ కు ట్రాన్స్ ఫర్ చేస్తుంది. అయితే వినియోగదారులు సెంట్రల్ బ్యాంకు ఖాతాదారులై ఉండాలి. బ్యాంక్ సిబ్బందితో పాటు కస్టమర్స్ సమయాన్ని ఆదా చేసుందుకు ఈ ఏటీఎం ఉపయోగపడుతుంది. అదే విధంగా గోల్డ్ లోన్ గురించి అధికారులపై ఆధారపడకుండా, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఈ టెక్నాలజీ ఏటీఎం ఉపకరిస్తుంది. ఇది సక్సెస్ అయితే దేశంలోని అన్ని బ్రాంచులలో ఏర్పాటు చేస్తామని సీఈఓ ఎం.వి.రావు తెలిపారు.

# నకిలీ మొక్కజొన్న విత్తనాల స్కాం

## రైతుల పట్ల కుట్రపై చట్టపరమైన పోరాటం
## 5000 ఎకరాల్లో వ్యవసాయ నష్టానికి బాధ్యులు ఎవరు?
## ములుగు జిల్లాలో భారీ వ్యవసాయ స్కాం

హైద్రబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 8

వెంకటాపురం, వాజేడు, కాన్నాయిగూడెం మండలాల్లోని 5000 ఎకరాల్లో రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేసి బహుళ జాతి కంపెనీలు, వారి దళారీలు కోట్లాది రూపాయలు దోచుకున్న ఘటన వ్యవసాయ రంగంలో పెను ప్రకంపనలు రేపుతోంది. ఈ మోసం కారణంగా ఒక్కో రైతు లబ్ధి ఆశించి లక్షన్నర రూపాయల నష్టం చవిచూశారు.

ఇన్సూరెన్స్ సొమ్మును దోచుకున్న దళారీల గుట్టురట్టు

నష్టపోయిన రైతులకు (కంపెనీలు) 1)సింజంట,2)హైటెక్, ఇవ్వాల్సిన ఇన్స్యూరెన్స్ సొమ్ము నేరుగా వారి ఖాతాల్లో జమ చేయకుండా, (గోడ వర్తి) నరసింహ మూర్తి, (ముడుంబ) శ్రీనివాస్ లాంటి దళారీల ద్వారా రూ. 25 కోట్లకు పైగా మళ్లించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రైతులకు న్యాయం: హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్

ఈ వ్యవహారంపై బీజేపీ లీగల్ సెల్ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ, బాధ్యులపై పి.డి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల తరఫున హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం స్పందన: విచారణకు ఆదేశాలు

రైతుల ఆందోళనతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. రైతులకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉండాలని, ఇన్సూరెన్స్ కంపెనీలు ఎకరానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

చట్టపరమైన చర్యలు లేకపోతే రైతుల భవిష్యత్తు ప్రమాదంలో

ఈ స్కాంలో మోసపోయిన రైతులు అప్పుల బాధతో జీవనోపాధి కోల్పోతున్నారు. బహుళ జాతీయ కంపెనీలు,



దళారీల అక్రమ లావాదేవీలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని రైతులు ఇలాంటి మోసాలకు గురవుతారని న్యాయవాదులు హెచ్చరిస్తున్నారు.

సత్వర న్యాయం కోసం రైతుల పోరాటం

ఈ వ్యవహారంపై చట్టపరమైన పోరాటం కొనసాగుతుందని, న్యాయపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి మోసాలను అరికట్టాలనే సంకల్పంతో పిట్టా శ్రీనివాసరెడ్డి ముందుకు వచ్చారు. రైతుల న్యాయపరమైన పోరాటం సఫలం అవుతుందా? ప్రభుత్వ చర్యలు ఎంత వరకు న్యాయం చేస్తాయి? ఈ వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా రాజకీయ దుమారం రేపనుందా? – సమాధానాల కోసం వేచి చూడాలి!

# శ్రీ వాగ్దేవి పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



బొల్లారం: మార్చ్ 3 (నివాస్ న్యూస్ ప్రతినిధి)


అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల డైరెక్టర్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి, కరెస్పాండంట్ సుమతి రెడ్డి పాఠశాల మహిళా ఉపాధ్యాయలతో కలిసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయలకు ఆటపాటలను ఏర్పాటు చెసి మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,

స్త్రీ లేకపోతే గమనం లేదు,

స్త్రీ లేకపోతే సృష్టిలో జీవమే లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని అన్నారు. అలాగే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో శరవేగంగా దూసుకుపోతున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కేక్ కట్ చెసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలీపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ గ్రామ వార్డు సచివాలయం లో మీ డా.టా ని నమోదు చేయండి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 8 గవర్నమెంట్ విడుదల చేసే ప్రతి పథకంలో అర్హత పొందాలి అంటే గ్రామ వార్డ్ సచివాలయంలో ప్రతి ఒక్కరూ మీ వివరాలు అందించవలసి ఉంటుంది కనుక ఎవరైనా మీ వివరాలు అందించకపోతే ఇప్పుటికైనా వివరాలు గ్రామ వార్డు సచివాలయం కు వెళ్లి నమోదు చేసుకోండి ఈ వివరాలను బట్టి తొందరలో రాబోయే ప్రతి పథకముగాని లేదా వ్యక్తికి కావాల్సిన సర్టిఫికెట్లు కానీ లైసెన్సులు గాని జారీ చేయడం జరుగుతుంది



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Department of GSWS - Mandatory for all citizens of Andhra Pradesh to include in the household database in order to access / avail any citizen services, schemes or benefits of the Government and also the data from the RTGS/GSWS household database is validate for processing any application or delivering any service, scheme or benefit by the Government - Orders - Issued.

DEPARTMENT OF GRAMA SACHIVALAYAMS AND WARD SACHIVALAYAMS

G.O.Ms.No.2 Dated:07.03.2025
Read :

From the Director, GSWS, Vijayawada vide their e-file computer.No. 2632513.

ORDER

In the reference read above, the Director, GSWS, Vijayawada has requested the Government to issue necessary directions to all the Departments for making it mandatory for all citizens of Andhra Pradesh to be included in the household database in order to access any citizen services, schemes, or benefits and also requested that the data from the RTGS/GSWS household database to be validated when processing any application or delivering any service, scheme, or benefit by the Government Departments.

2. The Digital Personal Data Protection Act, 2023, provides a structured framework for collecting, processing and securing personal data while balancing individual privacy rights and state interests. The Act allows for the processing of personal data by the Government under certain conditions, ensuring that individuals are informed of how their data is being used. Section 7(b) of the Act, specifically permits data collections for legitimate purpose such as providing subsidies, benefits and Government services, provided that individuals have either previously consented to such processing or their data is already available in government records. Section 7(b) reads as under:

*(b) for the State and any of its instrumentalities to provide or issue to the Data Principal such subsidy, benefit, service, certificate, licence or permits as may be prescribed, where –*
*(i) she has previously consented to the processing of her personal data by the State or any of its instrumentalities for any subsidy, benefit, service, certificate, license or permit; or*
*(ii) such personal data is available in digital form in, or in non-digital form and digitised subsequently from, any database, register, book or other document which is maintained by the State or any of its instrumentalities and is notified by the Central Government.*

PTO

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

యర్రగొండపాలెం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి తెలిపారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులను, మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధిపత్యం, అణచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని చెప్పారు. సమానత్వం కోసం సాగిన సమరమే ఈ దినోత్సవం కాబట్టి ఆకాశంలో సగభాగమైన మహిళలు అవకాశాల్లో, అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, వాడాల పద్మ, ఏకుల జయమ్మ, పబ్బిశెట్టి సుభాషిణి, సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రాములు నాయక్, సింగా ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, గిరిబాబు, ఫజుల్, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు వంతెనలు పున:ప్రారంభం

నివాస్ న్యూస్ ప్రతినిధి



గుంటూరు : గుంటూరులో పలు అభివృద్ధి పనులను కేంద్ర గ్రామీణాభావృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. ఆరేళ్లుగా నిలిచిపోయిన నందివెలుగు బ్రిడ్జి పనుల పూర్తికి కేంద్రం నుంచి రూ.36 కోట్లు మంజూరు చేయించినందుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి సత్కరించారు. అనంతరం డొంకరోడ్డులోని మూడు వంతెనల రైల్వే బ్రిడ్జి పనులను మంత్రి ప్రారంభించారు. దాదాపు నాలుగు నెలల తరువాత ఈ మార్గంలో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నందివెలుగు బ్రిడ్జి పనులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని, శంకర్ విలాస్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వచ్చేనెల ప్రారంభిస్తామని తెలిపారు. మూడు వంతెనల దగ్గర గతంలో ఉన్న రెండు ట్రాక్‌లను రూ.5.50 కోట్లతో నాలుగు ట్రాక్‌లు చేయగా ఈ ప్రాంతంలో ఇక డ్రెయినేజీ సమస్య ఉండబోదన్నారు. మూడు వంతెనల ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ మేరకు 60 అడుగులు రోడ్డు విస్తరణకు స్థానిక ప్రార్థన మందిరాల మతపెద్దలు, ప్రజలు సహకరించాలని కోరారు. నగరంలో ఇప్పటికే పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులు, విగ్రహాల వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యనూ పరిష్కరిస్తామన్నారు. కమిషనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ శంకర్ విలాస్, పెద పలకలూరు, గడ్డిపాడు వద్ద ఆర్వోబీలు మంజూరయ్యాయని, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల్లో పెనుమార్పుల ద్వారా గుంటూరును కార్పొరేట్ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు – పశ్చిమ నియోజకవర్గాలకు ప్రధానమైన వారధి అయిన మూడు వంతెనల రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరణ, అభివృద్ధి అవసరమని, పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఏ.పి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఏ.పి ఇండిస్టియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకరరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జిఎంసి ఎస్ఇ నాగమల్లేశ్వరరావు, ఇఇ సుందర రామిరెడ్డి, సిపి రాంబాబు, కార్పొరేటర్లు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# చదలవాడలో ప్రజాచైతన్య యాత్ర

నాగులుప్పలపాడు : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర బృందం నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడలో ఎస్సి ఎస్టి కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఎస్టి కాలనీల్లో రోడ్లు డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ఒక బోరైనా ఏర్పాటు చేయాలని తెలిపారు.

# డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలోని మెగా ఉచిత వైద్య శిబిరం

## సమానత్వం కోసం సాగిన సమరమే ఈ మహిళా దినోత్సవం
## డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్
## మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





నివాస్ న్యూస్ ప్రతినిధి

సమానత్వం కోసం సాగిన సమరమే ఈ మహిళా దినోత్సవం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిరాన్ని నిర్వచించి మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుని భారీ ఎత్తున్న మెగా ఉచిత శిబిరాన్ని కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రత్యేకంగా మహిళలకు సాధారణ పరీక్షలతో పాటు క్యాన్సర్ పై అవగాహన మరియు మధుమేహం,అధిక రక్తపోటు ఇంకా వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కావలసిన మందులు అందజేసి ఈ సందర్భంగా

పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ..

మహిళ అబల కాదు సబల అని నేటి బాలికలు ధైర్యంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు.మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐల్లవ్వ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈ దినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగ పాఠశాల విద్యార్థుల తల్లులతో నిర్వహించినా క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో వైద్య అధికారులు, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జీఓలకే పరిమితమైన 100 పడకల ఆస్పత్రి..





నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : నాయకుల ప్రసంగాల్లో వినిపించే సంక్షేమం పాలనలో కనపడ నట్లే, ప్రకటనల్లో ఉన్నంత ఉన్నతంగా ప్రభుత్వ పథకాలు ప్రజా క్షేత్రంలో కనపడవు. ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలను ప్రభుత్వాధికారులు అమలు చేయాలన్నా ప్రభుత్వం నిధులు సకాలంలో ఇవ్వదు. దీంతో సామాజిక అభివృద్ధి ఎన్నేళ్ళు అయినా "ఎక్కడ వేసిన గొంగలి అక్కడే" అన్నం చందం సామెతలా తయారు అవుతుంది. దీనికి మంచి ఉదాహారణ నియోజక వర్గం కేంద్రంలోని అరకొర సేవలు అందిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రంమే అని చెప్పుకోవచ్చు. వైద్య విధాన పరిషత్ యాజమాన్యంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రం 1999 లో నాడు మండల కేంద్రంగా ఉన్న అశ్వారావుపేట నడిబొడ్డులో నేటి మూడు రహదారులు కూడలిలో నెలకొల్పారు. అయితే ఈ ఆస్పత్రి 2010 వరకు డిస్పెన్సెర్ గానే సేవలు అందించింది. 2017 వరకు ఇద్దరు, ముగ్గురు వైద్యులచే ప్రజలు వైద్యసేవలు అందుబాటులో ఉండేవి. 2017లో ఇక్కడ నుండి కెమిలాయిడ్స్ ఎదురుగా నిర్మించిన సీమాంక్ సెంటర్ భవన సముదాయంలోకి మార్చారు. అప్పటి నుండే 30 పడకల ఆస్పత్రిగా సేవలు అందిస్తున్నప్పటికీ.. సౌకర్యాల లేమి, వైద్యులు లేమి నేటికీ వెంటాడుతూనే ఉంది. 30 పడకల ఆస్పత్రి నిబంధనలు ప్రకారం 12 రకాల విభాగాల్లో నిపుణులైన వైద్యులచే ఆధునిక వైద్యం అందించాలి. కానీ ఒకరిద్దరు వైద్యులే విధుల్లో ఉండటం, రోగ నిర్ధారణకు సమగ్ర పరీక్షలు నిర్వహించే సాంకేతిక సామాగ్రి లేకపోవడంతో అత్యవసర వైద్యం అందించాల్సిన ఆస్పత్రి ప్రథమ చికిత్సకే పరిమితమవటం నేటికీ కొనసాగుతోంది. పుర ప్రజలు విన్నపాలు మన్నించిన నాటి పాలకులు 08 ఆగస్ట్ 2023 లో ఈ ఆస్పత్రితో పాటు జిల్లా లోని మరి కొన్ని ఆస్పత్రులను అప్ గ్రేడ్ చేస్తూ 100 పడకల స్థాయికి విస్తరించిన తెలంగాణ ప్రభుత్వం రూ.37.50 కోట్లు నిధులు కేటాయించినట్లు గవర్నర్ చే గెజిట్ ను నాటి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ గెజిట్ కు అనుగుణంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ 26 ఆగస్ట్ 2023 లోనే 100 పడకల ఆస్పత్రిని నిర్మించి భవన సముదాయం ఏర్పాటు చేయాలని టీజీ ఎంఎస్ఐడీసీ( తెలంగాణ వైద్య సేవల మౌళిక సదుపాయాల అభివృద్ధి కల్పనా సహకార సంస్థ ఎండీ కి ఉత్తర్వులు జారీ చేసారు. 26 అక్టోబరు 24 టీజీ ఎంఎస్ఐడీసీ (తెలంగాణ వైద్య సేవల మరియు మౌళిక సదుపాయాల కల్పనా సహకార సంస్థ) ఇంజనీరింగ్ అధికారులు భవన నిర్మాణానికి అనువైన ప్రదేశం మా కాదా అని నేల స్వభావ పరీక్షలు నిర్వహించి అధికారులకు నివేదిక ఇచ్చారు.అయితే డీజేపీఆర్ అనే నిర్మాణ సంస్థ ఈ ఆసుపత్రి ని నిర్మించడానికి కాంట్రాక్ట్ పొందినట్లు సమాచారం. ఈ ఒప్పందం ఇంకా కొలిక్కి రాకపోవడంతో నిర్మాణంలో జాప్యం చోటుచేసుకుందని ఓ అధికారి తెలిపారు. ఇప్పటికే ఈ ఆస్పత్రి సముదాయంలో సీమాంక్ భవనంతో పాటు వైద్య విధాన పరిషత్ నిర్మించిన భవనం ఒకటి, ఐటీడీఏ నిధులతో నిర్మించిన విశ్రాంతి గది, ఇటీవల శ్రీ లక్ష్మి తులసి ఆగ్రో పేపర్ బోర్డ్ ప్రైవేట్ లిమిటెడ్ తన సీఎస్ఆర్ నిధులతో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనం అందుబాటులోకి వచ్చింది. అయినా వంద పడకల ఆస్పత్రికి సరిపడా సిబ్బందిని కేటాయించలేదు.

ఎనిమిది మంది వైద్యులు మాత్రమే ఉన్నారు: సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి

ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రం హోదాలోనే వైద్య సేవలు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతానికి నలుగురు స్పెషలిస్ట్ లు( నిపుణులు)తో పాటు మరో నలుగురు సాదారణ వైద్యులు మొత్తం ఎనిమిది మందిమి అందుబాటులో ఉన్నాం. వంద పడకల ఆస్పత్రి (క్యాడర్ స్ట్రెంగ్త్) ను భవనం నిర్మాణం అయి సదుపాయాలు కల్పించాక పోస్ట్ లు మంజూరు చేస్తారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం: టీజీ ఎంఎస్ఐడీసీ ఇంజనీర్ సలీం

కాంట్రాక్టర్ తో ఒప్పంద ప్రక్రియ చివరి దశలో ఉంది. అది పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

నూతన భవనం త్వరలోనే ప్రారంభిస్తాం: డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు

సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన భవనం త్వరలోనే ప్రారంభిస్తాం. ప్రస్తుతం తాత్కాలికంగా ఈ భవనంలోనే సేవలు ప్రారంభించాం.ఎమ్మెల్యే ఆదినారాయణ గారు ఎపుడు సమయం ఇస్తే అపుడు లాంఛనంగా ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నాం.

# కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే. ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్

## యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నా
## విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం
## ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం
## వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
## జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు, చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వలేం
## ఇండియా టుడే కాంక్లేవ్ లో మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 8

న్యూఢిల్లీః కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు గారు అడ్వాంటేజ్ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్ లో మంత్రి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకుని పరిపూర్ణత సాధించాను. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నా బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తున్నాను. స్టాన్ ఫోర్ట్ ఎంబీయే బిజినెస్ కు మంచిది. రాజకీయాలకు పాదయాత్ర చాలా ముఖ్యం. పాదయాత్ర రాజకీయాల్లో ఎంబీయే వంటిది. పాదయాత్ర ద్వారా సమస్యలను మరింత బాగా అర్థంచేసుకోగలగుతున్నాను. నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నాను.

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటుచేస్తాం. ఇందులో మరో ఆలోచనకు తావులేదు. వైటూకే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఏపీ వంతు. నైపుణ్యం గలిగిన మానవ వనరులు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకువెళ్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ లో మార్పులు తీసుకువస్తున్నాం. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలో వచ్చింది. ఈ నెలాఖరునాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా ప్రజలకు అందించనున్నాం. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులను సులభంగా వాట్సాప్ సేవలో పొందవచ్చు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్ లో మరిన్ని సేవలను ప్రజలక అందుబాటులోకి తీసుకువస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కు అందరూ సిద్ధంగా ఉండాలి.

కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్

కర్టాటకకు బెంగుళూరు, తమిళనాడు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ సిటీలు ఉన్నాయి. కానీ ఏపీకి మాత్రం చంద్రబాబునాయుడు గారు ఉన్నారు. ఆయనే మాకు అడ్వాంటేజ్. ఈ శుక్రవారం టాటా పవర్ తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. నైపుణ్యగణన కంటే కుల గణన చాలా సులభం. రాష్ట్రంలో నైపుణ్య గణనను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం.

ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం

త్రిభాషా విధానంతో మాతృభాషకు అన్యాయం జరుగుతుందని భావించడం లేదు. భారతదేశంలోని భాషా వైవిధ్యమే దానిని అడ్డుకుంటుంది. ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నాం. స్థానిక భాష తెలుగు. మాతృభాషల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. హిందీని బలవంతంగా రుద్దుతారని భావించడం లేదు. నర్సులు, హోంకేర్ ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి ఆ భాషలను సైతం నేర్చుకోవాలి. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరం. ఎన్డీయే కు మేం బేషరతుగా మద్దతు




ఇస్తున్నాం.

ఓకేలివైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవులి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, హత్యాయత్నం కేస%స్త్ర% నమోదు చేశారు. వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు. వైసీపీ హయాంలో నిరసన తెలిపేందుకు కూడా అవకాశం లేదు. మా ఇంటికి తాళ్లు కట్టారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్తున్నారు. నేడు డిప్యూటీ సీఎం కంటే జగన్ కు భద్రత ఎక్కువ. వైసీపీ పాలనలో మద్యంలో అవినీతి, ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది. సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది.

జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు

1990ల్లో అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరిగేవి. నేడు అలాంటి చర్చలు లేకపోవడం బాధాకరం. జగన్ రెడ్డి వైసీపీకి నాయకుడు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలి. చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వలేం. మేం చట్టాలను గౌరవిస్తాం. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను ఎలా ఉల్లంఘిస్తాం?

మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలుపొందా

1985 నుంచి తెలుగుదేశం పార్టీ గెలుపొందని మంగళగిరి నుంచి పోటీచేసి 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూశాను. 2024 ఎన్నికల్లో పోరాడి 91వేల భారీ మెజార్టీతో గెలిచాను. ఏపీలో ఇది మూడో అత్యధిక మెజార్టీ. కష్టమైన హెచ్ ఆర్డీ శాఖను ఎంచుకున్నానన్నారు. తన భార్య బ్రాహ్మణి తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని, మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

తాళ్లరేవు : రబీ సాగుకు అవసరమైన సాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటు, మూలపొలం, పత్తిగొంది, రాంజీనగర్ ప్రాంతాలకు చెందిన రైతులు ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారులు ఎవరూ కార్యాలయంలో లేకపోవడం 216వ నెంబరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. సాగునీరు అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఆందోళన విరమించాలని ఆదేశించారు. దీంతో రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇరిగేషన్ అధికారులను రప్పిస్తానని ఎస్ఐ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కాకినాడ జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడారు. ప్రతి ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారన్నారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరుకుందన్నారు. ఈ సమయంలో సాగునీటిని సరఫరా చేయకపోవడంతో పంటను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సాగునీరు అందిస్తామని అధికారుల హామీతోనే రైతులు పంటలు వేశారని, ఈ సమయంలో అధికారులు పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఒఎన్జిసి, రిలయన్స్ వంటి పరిశ్రమలకు సాగునీరు తరలిస్తూ రైతాంగానికి అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. వెంటనే సాగునీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కాకరపల్లి వెంకటేశ్వరరాజు, దంగేటి రామకృష్ణ, గంజా శ్రీనివాసరావు, మేడిశెట్టి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, వాసంశెట్టి రామకృష్ణ, పాలెపు ఈశ్వరరావు, వైదాడి ధర్మారావు, దంతులూరి వెంకటసుబ్బరాజు, పెద్ద ఎత్తున కౌలు రైతులు పాల్గొన్నారు. సాగునీరు అందించకపోతే ఆందోళన ఉధతంసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుపంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాళ్లరేవు నీటి పారుదల శాఖ ఎఇఇ కార్యాలయం వద్ద రైతులు నిర్వహించిన రాస్తారోకోకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. శివారు ప్రాంత పొలాలకు నీరందేలా చూడాలన్నారు. సాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట : మహిళలకు ఓటు హక్కు, వారి పై జరుగుతున్న క్రూరమైన దోపిడీకి, పని పరిస్థితులు పై వ్యతిరేకంగా మహిళా కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా ఏర్పడిందే ఈనాడు జరుపుకుంటున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ అన్నారు. శనివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని కట్ట రాధ అధ్యక్షతన నిర్వహించారు. పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. మహిళలకు సమానత్వం, న్యాయం, దోపిడి, వివక్ష రూపుమాపేవరకు మహిళా లోకం అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం వర్కర్స్ ను కార్మికులకు గుర్తించాలని వారికి కనీస వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్,ఐద్వా మండల నాయకురాలు నిర్మల, భారతి, యామిని, నాగమణి, రాజేశ్వరి, రమణ, విజయ, నాగ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# 12న ఉపాధి హామీ కూలీల చలో విజయవాడ

దుగ్గిరాల : ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధన కోసం 12న విజయవాడలో జరిగే మహాధర్నాలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. మండలంలోని మంచికలపూడిలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జెట్టి బాలరాజు, ఈమని అప్పారావు, నాయకులు వై.బ్రమేశ్వరరావు శనివారం సందర్శించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంద రోజులు ఉపాధి హామీ పని పూర్తి చేసుకున్న వారికి అదనంగా పని దినాలు కల్పించాలని, జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికీ పని చూపాలని, సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు.